నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
బుధవారం 14 మే 2025 పేజీలు 9





తెలంగాణను నైపుణ్య హబ్‌గా మార్చాలన్నదే

# ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య కేంద్రం హబ్
- ఈ డిసెంబర్ 9 న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- స్కిల్ యూనివర్సిటీ పనులను పరిశీలించిన మంత్రి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 13): తెలంగాణ రాష్ట్రాన్ని నైపుణ్య హబ్‌గా తీర్చిదిద్దేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యునివర్సీటీ మార్గ నిర్ధేశంలో రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చే స్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మిగతా 2లో

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసమే

# పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాలు

రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (మే 13):గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం నియో జక ొవర్గ పర్యటనలో భాగంగా మోమిన్ పేట మండలంలో 10 కోట్ల వ్య యంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారం భోత్సవాలు శంకుస్థాపనలు గావిం చారు. ఈ సంద ర్భంగా రాళ్ళ గుడు పల్లి నుండి గుట్టమిది తాండా వరకు 2.40 కోట్లతో విలువ గల గిరిజన అభివృద్ధి ప్రత్యేక నిధులతో చేప ట్టిన బీటీ రోడ్డు, ఉపాధి హామీ పథకం కింద రాళ్ళ గుడుపల్లిలో మిగతా 6లో

రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోవాలి

– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్( మే 13);శ్రీ రెవెన్యూ సదస్సును రైతుల సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొందుర్గ్ మండల పరిధిలోని విశ్వనాథ్ పూర్,వెంకిర్యాల గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లా డుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగు తుందని అన్నారు. మిగతా 6లో

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే

# లోకల్ బాడీ ఎన్నికలు పెట్టండి

కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం/జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 13): కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే లోకల్ బాడీ ఎన్నికలు పెట్టాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మిగతా 2లో

## ఎల్ఐసి బ్రాంచి ఏజెంట్‌ల సంఘం అధ్యక్షులుగా చేవెళ్ల కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి




వికారాబాద్ మేజర్ న్యూస్ (మే13) ఎల్ఐసి బ్రాంచి ఏజెంట్‌ల సంఘం అధ్యక్షులుగా చేవెళ్ల కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి నియామకం అయ్యారు. మంగళవారం వికారాబాద్ లోని లియాఫీ భవనంలో ఎల్ఐసి బ్రాంచి ఏజెంట్ ల సంఘం లియాఫీ 14వ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మిగతా 6లో

### తెలంగాణను నైపుణ్య హబ్‌గా మార్చాలన్నదే

# ప్రభుత్వ లక్ష్యం





**మొదటిపేజీ తరువాయి...** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో మంగళవారం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణపనులు పురోగతిని మంత్రి పరిశీలించారు. అనంతరం గుత్తేదార్ సంస్థ ప్రతినిధులు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు సకాలంలో పూర్తి చూసేందుకు తీసుకోవల్సిన చర్యలపై విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలని సంకల్పంతోనే అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వివరించారు. తెలంగాణ యువతలో ప్రతిభ కొదవలేదని కొంచే సానబెడితే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఓవైపు పరిశ్రామికాభివృద్ధి ప్రోత్సహిస్తూనే మరో వైపు తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలిదశలో భాగంగా మీర్‌ఖాన్‌పేట్‌లోని స్కిల్స్ యునివర్సిటీ శాశ్వత క్యాంపస్‌లో అకాడమిక్ బ్లాక్, ప్రయోగశాలలు, వసతి గృహాలు,వైస్ చాన్సలర్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం స్కిల్స్ యూవర్సిటీలో సంబంధిత దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో ఫార్మా రిటైల్, లాజస్టిక్, ఏవియేషన్, ఏయిర్పోర్స్ మేనేజ్మెంట్ కోర్సులను అందిస్తున్నామన్నారు. ఇట్టి కోర్సులకు మంచి డిమాండ్ ఉందని, విజయవంతంగా పూర్తి చేసిన 70 నుంచి 80 శాతం మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఏడాది వ్యవధిలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఒకే సారి 100 అడుగులు వేయలేమని తెలసిన కొందరు ప్రతిపక్షనేతలు మా పై దృష్పచారం చేస్తున్నారని మంత్రి అన్నారు. భావి తరాల అవసరాల కోసం సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నాలుగో నరగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామని వ్యక్తం చేశారు. తర్వలో ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయాన్ని స్థానికంగా ప్రారంభిస్తామని తెలిపారు. సమావేశంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చాలన్సలర్‌వీఎల్‌విఎస్‌ఎస్ సుబ్బారావు, ఓఎస్టీ, రిజిస్త్రార్ చమాన్ మోహతా, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కృష్ణ నాయక్, యాదయ్య, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సురేందర్, ప్రశాంత్‌కుమార్, మండల కోఆర్డనేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, సీనియర్ నాయకులు కప్పాటి పాండురంగారెడ్డి, సరికొండ మల్లేష్, గంగుల ప్రభాకర్‌రెడ్డి, సరికొండ పాండు, అందుగుల సత్యనారాయణ, సయ్యద్ అజీజ్, గౌరిగె రాజు, యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, వరికుప్పల బాబు,ఏకుల మహేంద్, జగదీష్, గాదె కుమార్, గణేష్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గర్తు తెలియని వాహనం డీకొని వ్యక్తి మృతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 13): గుర్తు తెలియని వాహనం డీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కందుకూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మృతుని భార్య జ్యోతి పిర్యాదు మేరకు మంగళవారం సీఐ కె.సీతారామ్ తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన పోల్‌దాస్ రాజు(40) ముచ్చర్లలో జాతరకు వెళ్లి తిరిగి తన మోటార్ సైకిల్‌పై గ్రామానికి వస్తుండా శ్రీశైలం-హైద్రాబాద్ జాతీయ రహదారి 765 పై ఏస్ హోటల్ దాటగానే గుర్తు తెలియని వాహనం బైక్‌ను డీకొట్టడంతో అకస్మాతుగా రోడ్డుపై నడుస్తూ వెళ్తున్న మను, జగన్‌లకు డీకొట్టింది. దీంతో రాజు రోడ్డుపై పడిపోవడంతో తీవ్రగాయాలు అయ్యాయి. 108 లో తీసుకవెళ్లడాని సిద్దమవుతుండగా సిబ్బంది పరీక్షించి అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. పోస్టుమర్టం నిమిత్తం ఉస్మానియా తర లించినట్లు సీఐ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

### ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే

# లోకల్ బాడీ ఎన్నికలు పెట్టండి

**మొదటిపేజీ తరువాయి...** మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ మేరకు మొత్తం 380 చెక్కులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఆ హామీలను పూర్తిగా విస్మరించి ప్రజల విశ్వాసాన్ని ద్రోహించింది. ఇప్పటికీ ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేని విధంగా లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణను వాయిదా వేస్తున్నారు. దమ్ముంటే వెంటనే ఎన్నికలు పెట్టండి. ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు అని తీవ్రంగా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

ప్రజాసంక్షేమమే మా లక్ష్యం

మేము అధికారంలో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా అందించాం. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నం చేశాం. ఇప్పటికీ ప్రజల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత, అని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల తాసిల్దార్ ఇందిరా దేవి, జల్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రామ్, మాజీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ అఫ్జల్ ఫమిద, మాజీ కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, దూడల శ్రీనివాస్ గౌడ్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, గుండు నర్సింగ్, బీఆర్ఎస్ పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సామగ్రి పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 13): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి. సరస్వతి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సిబ్బందికి వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గొడుగులు, వాటర్ బాటల్స్ క్యాప్స్ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మంగళవారం ఆ సామగ్రిలను సిబ్బందికి పంపిణీ చేశారు. సిబ్బంది అందరూ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ సమీపంలో రెండు బైకులు ఢీ

### – ఒకరి మృతి, మరొకరికి గాయాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 13): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలో పిరమిడ్‌కు వెళ్ళు రహదారిపై ఈనెల 12న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతిచెందగా మరొక వ్యక్తి తీవ్ర గాయాలకు గురైనట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండకు చెందిన లారీ డ్రైవర్ మునావత్ సోమ్లా (38) ఈనెల 12న రాత్రి సుమారు 9గంటల సమయంలో పల్సర్ బైక్‌పై గాన్గుమర్లతాండ నుండి కడ్తాల్ మండల కేంద్రానికి వస్తుండగా ఎదురుగా గాన్గుమర్లతాండకు వెళ్తున్న మరో పల్సర్ బైక్ వేగంగా వచ్చి సోమ్లా బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన సోమ్లాను 108 అంబులెన్స్ ద్వారా మహేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన అక్కడి వైద్యులు సోమ్లా మృతిచెందినట్లు నిర్ధారించారని, ప్రమాదంలో గాన్గుమర్లతాండకు వెళ్తున్న మరో వ్యక్తి అయిన రామస్వామి తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతున్నట్లు సి.ఐ వెల్లడించారు. ఈమేరకు మృతుడి తమ్ముడు పాండు ఫిర్యాదుమేరకు మంగళవారం కేసు నమోదుచేసి సోమ్లా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సి.ఐ తెలిపారు.

## కరెంట్ షాక్‌తో భర్త మృతి, భార్యకు గాయాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 13): కరెంట్ షాకుతో భర్త మృతి, భార్యకు గాయాలు అయిన ఘటన కందుకూరు మండలం మాదాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. మృతుని కుమారుడు మంద భాస్కర్ కందుకూరు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు మేరకు సీఐ కె.సీతారామ్ తెలిపిన వివరాల ప్రకారం మండ లంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మంద రాములు వ్యసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. రోజు మాదిరిగా మంగళవారం ఉదయం అందాజ 8:30 గంటలకు పశువులకు గడ్డి తీసుకరావడానిక పక్క పొలానికి వె ళ్లి కొడవలితో గట్టుపై గడ్డి కోస్తుండా బోరు మోటర్‌కు వెళ్ళే కరెంట్ వైర్ కొడవలికి తాకగా కరెంట్ షాకుతో పడిపోయాడు. రాములు భార్య సుజాత ఉదయం 10:15 గంటలకు అన్నం బాక్స్ తీసుకుని పొలానికి వె ళ్ళి చూడగా విగతజీవిగా పడిఉన్న భర్తను చూసి ముట్టుకోగా ఆమెకు షాకు తగిలి గాయాలు అయ్యాయని, ఆమె అరుపులు విని అటువైపు నుండి వెళ్తున్న గ్రామస్తులు వచ్చి చూసే సరికి రాములు చనిపోయి ఉన్నాడని కుమారునికి సమాచారం అందించినట్లు తెలిపారు. కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇస్మాయిల్ ఖాన్ గూడలో వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవం



అమ్మవారి కళ్యాణ మహోత్సవం.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 13) :** పోచారం మున్సిపాలిటి పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడలోని శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవతా సహిత శ్రీ రేణుక ఎల్లమ్మదేవి త్రిరాత్రోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవం పచట్టి పందిరిలో ఫౌండర్ చైర్మన్ ఈగ లలితా కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో పురోహితుల మత్సోచ్చరణల మధ్య వైభవంగా జరిగింది. అనంతరం భక్తులు భక్తి శ్రద్దలతో అగ్నిగుండ తొక్కారు. కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గొంగళ్ళ బాలేష్, గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు ఈగ లాస్య మధు ముదిరాజ్, ఈగ నందిని రాము ముదిరాజ్, గ్రామ పూజారి రాంమూర్తి శర్మ, ఆలయ పూజారులు వేణుమాధవ్ శర్మ, శ్రీనివాస్ పంతులు, ఆలయ పెద్దలు ఈగ ప్రేమలత వెంకటేష్ ముదిరాజ్, ఈగ లావణ్య శ్రీశైలం ముదిరాజ్, ఈగ రజిత శివ, ఈగ వేణు దివ్య, ఈగ విష్ణువర్ధన్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు.

## మూడు చింతలపల్లి లో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన.....



ధరకాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్(మే13):**
మూడు చింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులతో ఎంపీడీవో గీతారెడ్డి మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాస్ పథకంలో ఎంపికైన లబ్ధిదారుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు. రూ. 50 వేలు, లక్ష లోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యూనిట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గీతారెడ్డి మాట్లాడుతూ మూడు చింతలపల్లి మండల లోని పలు గ్రామాల నుంచి సుమారుగా 631 రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.అలాగే లక్షలోపు రుణానికి దరఖాస్తు చేసుకున్న వారు 12 మంది ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సంజయ్, జూనియర్ అసిస్టెంట్ హైదర్, ఎస్సీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ప్రతినిధులు శ్రవణ్, శ్రీహర్ష లక్ష్మణరాజు, పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాలలో ప్రవేశానికి కౌన్సిలింగ్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 13):**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో యంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం ఇంటర్ లో ప్రవేశాల కోసం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 15న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ హయత్ నగర్ విజిటిజి కళాశాలలో నిర్వహించే కౌన్సెలింగ్ కు ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు బదిలీ ధ్రువపత్రం, పదో తరగతి మార్కుల మెమో, స్టడీ, కండక్ట్ సర్టిఫికెట్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ జిరాక్స్, మూడు ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు.

## విత్తన కంపెనీలపై వ్యవసాయ శాఖ ఆకస్మిక తనిఖీలు..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,13):**

- నాణ్యమైన ఉత్పత్తి, సరఫరా తప్పనిసరి నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు :
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి చంద్రకళ

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ అన్నారు.మంగళవారం ఆమె నేతృత్వంలో, హైదరాబాద్ విత్తన ధృవీకరణ అధికారి ఎం. శివకుమార్‌తో కలిసి మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లాలోని విత్తన కంపెనీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గండి మైసమ్మ, దుండిగల్, కుత్బుల్లాపూర్, బాలానగర్ మండలాల్లోని సంస్థలు ఈ తనిఖీలకు గురయ్యాయి. ఇందులో కొంపల్లిలోని నూజివీడు సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కుత్బుల్లాపూర్‌లోని తెలంగాణ స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రధానంగా పరిశీలించబడిన సంస్థలు.తనిఖీల్లో భాగంగా అధికారులు స్టాక్ రిజిస్టర్లు, నిల్వల వివరాలు, విత్తన నమూనాలు, నాణ్యత ప్రమాణాలను సమీక్షించారు. అనుమతి లేని విత్తనాలు లేదా నాణ్యతలో లోపం ఉన్న ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు.లఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి చంద్ర కళ మాట్లాడుతూ, “విత్తన తయారీ, సరఫరాలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేసి విక్రయిస్తే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు. రైతులకు నష్టం కలిగించే వారిని ఏ మాత్రం ఉపేక్షించం” పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో కుత్బుల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి యాదగిరి, బాలానగర్ మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల గోదాంలో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

## రాజకీయ నాయకులతో తహసీల్దార్ సమావేశం

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 13):**




ఓటరు జాబితాపై తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు తదితర వాటిపై చర్చించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మధు సూదన్ యాదవ్, ఆసిఫ్ ఖాన్, శంకర్ నాయక్, శ్యామ్ సుందర్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర....

- ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి...
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పూడుర్ ,మేజర్ న్యూస్(మే13):**
యోగానంద శ్రీ లక్ష్మీనరసింహస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన యోగానంద శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలలోపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలనిల సూచించారు.ఆర్థిక సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా పడి రైతుల ఇంట సిరుల పంటలు పండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ డైరెక్టర్ నరసింహారెడ్డి, నాయకులు శ్రీనివాస్ గుప్తా, రఘురాం రెడ్డి,చిన్న నారాయణ,అంబటి రాజు, జగన్మోహన్ రెడ్డి, కండ్లపల్లి శ్రీనివాస్,కాటం రామచందర్,గోపాల్, సుభాష్,వీరేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్, మే,13:**

- బాధిత కుటుంబానికి రూ.33 వేల చెక్కు అందజేత
- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేట్ మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన జి.ప్రసాద్ చికిత్స ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి చేసిన విజ్ఞప్తి మేరకు మంజూరైన రూ.33 వేల చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యురాలు లక్ష్మికి బోయిన్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నదని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు మహంకాళి అనిత లాలయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నార్సింగి మున్సిపల్ కమిషనర్ తీరుపై ధ్వజమెత్తిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి

## కలెక్టర్, మంత్రులను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 13): నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ ప్రవర్తన తీవ్ర అభ్యంతరకరంగా ఉందని నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. అంతా తన ఇష్టానుసారంగా కమిషనర్ తీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలను లేవనెత్తారు. కమిషనర్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కలెక్టర్ ఆఫీసు చుట్టూ తాను తిరిగి బ్యాలెట్ బాక్సులను ఖాళీ చేయించానని అన్నారు. ఈ విషయంపై ఎవ్వరు పట్టించుకున్న పాపన పోలేదని, చూసి చూడనట్లుగా వ్యవహరించారని గుర్తు చేశారు. 17 వ వార్డులో కమిటీ హాల్ లేకపోవడంతో పాత గ్రామ పంచాయతీ ఆఫీసును కమిటీ హాల్ కట్టడానికి కౌన్సిల్ మీటింగ్‌లో తీర్మానం చేసినట్లు వివరించారు. కృష్ణమోహన్ రెడ్డి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాక కమిటీ హాల్ పనులు నిలిపివేశారని తెలిపారు. చాలా సార్లు కమిషనర్‌ను బిల్డింగ్ గురించి కలిసినా పట్టించుకోలేదన్నారు. పన్నులు మాత్రం ప్రజలు చెల్లించేలా తాను స్వయంగా కృషి చేశానన్నారు. 90 శాతం ఇంటి పన్నులు కట్టించినా స్పందించలేదని మండిపడ్డారు. రూ.285 కోట్లు వచ్చినా కమిటీ హాల్ విషయంలో కమిషనర్ వ్యవహార శైలీ అభ్యంతరకరమన్నారు. వట్టినాగులపల్లి మొదలు నార్సింగి మున్సిపాలిఆటీలో ఎన్నో ప్రైవేట్ బిల్డింగ్‌లు అక్రమంగా కడుతున్నారన్నారు. ప్రజలకు ఉపయోగపడే కమిటీ హాల్ పనులు ఆపడం ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. ఎవరితో ఫోన్ చేయించినా లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నారన్నారు. తనను ఎవరు ఏం చేయలేరని, మంత్రులు తనకు తెలిసిన వారు ఉన్నారని, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. తాము అధికార పార్టీలో ఉండి కూడా అహర్నిశలు కష్టపడి ప్రజల మధ్య ఉంటూప్రభుత్వ పథకాలన్ని ప్రజల్లో తీసుకెళ్తూ గత కొద్ది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్నట్లు తెలిపారు. అయినా ప్రజలకు ఉపయోగపడే బిల్డింగ్‌పై ఇంత పక్షపాత వైఖరి ఏంటని మండిపడ్డారు. ఈ విషయంపై కమిషనర్‌ను నిలదీస్తే మీ వాళ్లే వద్దంటున్నారని తప్పించుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే చెప్పినా బేఖాతరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌కు, ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఐ డోంట్ కేర్ – కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

స్థానికంగా ఆయనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన స్పందన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎవరేం అన్నా ఐ డోంట్ కేర్ అనేలా సమాధానం ఇవ్వడం కొసమెరుపు

# అంతిరెడ్డిగూడలో వైభవంగా రేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 13): నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామంలో మంగళవారం ఈదుల్ల రేణుకా ఎల్లమ్మదేవత కళ్యాణోత్సవాన్ని గౌడసంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్‌గౌడ్ ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, నందిగామ మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామిగౌడ్, పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రేణుకా ఎల్లమ్మదేవత కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో నైవేద్యాన్ని తీసుకొని బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, నాయకులు చించేటి క్రిష్ణ గౌడ్, మెక్కొండ యాదయ్య, పాలమాకుల పెంటయ్య గౌడ్, అగ్గి అంజయ్య గౌడ్, దేపల్లే క్రిష్ణయ్య, మెక్కొండ క్రిష్ణయ్య, ఆంజనేయులు గౌడ్, దేపల్లే రాజేందర్‌గౌడ్, యాదయ్య గౌడ్, రవీందర్ గౌడ్ , బాల్చెట్టి సురేష్, దేపల్లీ శ్రీశైలం, సారా వెంకటేష్, గౌడ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలలో మౌలీక సదుపాయాలు కరువైనాయి...

- రోహ్యింగుల ఆధార్ కార్డులు చెక్ చేయాలని ఇన్స్పెక్టర్ కు విజ్ఞప్తి
- బిజెపి మీర్ పేట్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముఖేష్ ముదిరాజ్





బాలాపూర్ మేజర్ న్యూస్(మే 13): మీర్ పేట్ కార్పొరేషన్ పలు డివిజన్లో నున్న స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారి ఆర్వో కు వినతి.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెద్ద చెరువు వద్ద ఉన్న స్మశాన వాటిక, లెనిన్ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న స్మశాన వాటిక, జిల్లెల్ల గూడ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఈ స్మశానవాటికలు ప్రజలకు అందుబాటులో లేవని ప్రజలు వేరే ప్రాంతాలలో ఉన్న స్మశాన వాటికలకు పార్థివ దేహాలను తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని మీర్ పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. అన్నిస్మశాన వాటికలలో స్నానాల గదులు లైటింగ్ సిస్టం అందుబాటులో ఉండేటట్లు పిచ్చి మొక్కలు లేకుండా అక్కడ మొత్తం శుభ్రంగా ఉంచాలని మీర్ పేట్ మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేని సందర్భంగా, ఆర్వో చంద్రశేఖర్ కి వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా మీర్ పేట్ కార్పొరేషన్ లో రోహ్యింగలు ఎక్కువగా కనిపిస్తున్న సందర్భంగా దేశభద్రతలో భాగంగా వారి ఆధార్ కార్డు చెక్ చేయాలని వారిని వెంటనే ఇక్కడి నుంచి పంపాలని మీర్ పేట్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజుకు విజ్ఞప్తితో విజ్ఞతపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మీర్ పేట్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్ ఏ భీమరాజు, రాష్ట్ర నాయకులు సూల ప్రభాకర్, గోపీనాథ్, తుమ్మల రమేష్, సిద్దాల శ్రీనివాస్, మల్లికార్జున్, రాఘవేందర్, హైందవి కృష్ణారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరుగుతున్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 13): కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ ఉట్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం మూడవ రోజు తేరేటీ లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేద పండితులు రేవల్లి రాజు శర్మ వేద మంత్రాలతో సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. భ క్తి శ్రద్దలతో పూజలు, ప్రశాంతతకు, మానసిక ఉల్లాసం,ఆధ్యాత్మిక వికాసాకి దోహదం చేస్తాయని రాజు శర్మ తెలిపారు. కార్యక్రమంలో తేరేటీ రవి, సుధాకర్, అనిల్, చెన్నయ్య, ఊటు మహేందర్, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

# సుధాకర్ మాదిగను పరామర్శించిన మందకృష్ణ మాదిగ



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 13):ఇటీవల ప్రమాదానికి గురై కాలు ఫ్యాక్చర్ తో బాలాపూర్ చౌరస్తాలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా నాయకులు బత్తిన సుధాకర్ మాదిగను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... సుధాకర్ మాదిగ త్వరగా కోలుకొని ప్రజలకు తన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సుధాకర్ మాదిగ ప్రమాదానికి గురి కావడం చాలా దురదృష్టకరం ఆవేదనకు గురి చేసిందని అన్నారు. సుధాకర్ మాదిగ వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు నా సహాయ సహకారాలు మద్దతు ఉంటుందని మందకృష్ణ మాదిగ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు బోర్ర రవి,కే. శ్రీధర్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళాశక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డిఆర్‌డిఓ

★ఏపిఎం, సిసిలు, విఓఓబి, విఓఏలతో కలిసి కుట్టుపై మహిళలకు పలు సూచనలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 13): మాడ్గుల మండల కేంద్రంలోని మహిళాశక్తి కుట్టు కేంద్రాన్ని మంగళవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ సూర్యారావు సందర్శించారు. ఈసందర్భంగా ఏపిఎం, సిసిలు, విఓఓబి, విఓఏలతో కలిసి మహిళలకు బాలబాలికల నిక్కర్, స్కర్ట్ కుట్టే విధానంలో పట్టీలు, జేబుల గురించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏపిఎం సుదర్శన్ రెడ్డి, సిసిలు మల్లేష్, , రాములు, వెంకటయ్య, శ్రీశైలం, యాదయ్య, పోచయ్య, విఓబిబి, విఓఏలు తదితరులు ఉన్నారు.



ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కందుకూరు పర్యటనలో భాగంగా కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.
మేజర్‌న్యూస్, కందుకూరు

# చెత్త లేదు...ఎరువు లేదు

- కానరాని వాన పాములు పట్టించుకోని అధికారులు
- నిరుపయోగంగా మారుతున్న కంపోస్ట్ షెడ్డులు
- ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తున్న తడి పొడి చెత్త



ఎరువులు కాక ...కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా మారుతున్నాయి. గ్రామాలల్లో సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేసి వాటితో పంచాయతి(జీపీ)లకు ఆధాయం వచ్చేల ప్రభుత్వం లక్షల రుపాయలు ఖర్చు పెట్టి ప్రతి గ్రామ పంచాయతీలల్లో కంపోస్టు షెడ్లు నిర్మించారు. కాని అవి చెత్త లేక, ఎరువులు కాక నిరుపయోగంగా మారుతున్నాయి. ఉన్నతా ధికారులు, మండల అధికారుల పర్యవేక్షన సక్రమంగా లేక, వాటిని వినియోగంలోకి తేవడంతో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుంది.

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 13):**
పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో అప్పట్లో గత ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాతికి కంపోస్టు షెడ్లు మంజూరు చేసింది. ఓ షెడ్ నిర్మాణానికి సుమారు రూ.2లక్షలకు పైగా నిధులు మంజూరు చేసి సర్పంచ్లు నిర్మాణ పనులు అప్పగించింది. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, గ్రామాలల్లో సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేసేందుకు ప్రతి జీపీల్లో కంపోస్టు షెడ్లను నిర్మించారు. గ్రామాలల్లో సేకరించిన తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి, షెడ్లకు వచ్చిన తరువాత ప్లాస్టిక్, సీసాలు, ఇతర చెత్తనే వేరు వేరుగా చేయాల్సి వస్తుంది. కాని మండలంలో అది ఎక్కడ అమలు కావడం లేదు. వ్యర్థ పదార్థాలు, కూరగాయల వ్యర్థాలతో సేంద్రియ ఎరువుకి ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. దానిని పూర్తి బాధ్యత పంచాయతి కార్యదర్శులలే చుడాల్సి ఉంటుంది. వాటి పర్యవేక్షణ మాత్రం మండల అధికారుల భాధ్యత ఉంటుంది. కాని మండలంలో ఎక్కడ అమలు కావడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. కంపోస్టు షెడ్ల ద్వార సేంద్రియ ఎరువులు తయారు చేసిన తరువాత వాటిని రైతులకు విక్రయాలు చేసి పంచాయతికి ఆదాయ వనరులు మార్చుకోవలసి ఉంటుంది. కాని మండలంలో కంపోస్టు షెడ్లు చెత్త లేక .. ఎరువులు కాక నిరుపయోగంగా మారుతున్నాయి. ముఖ్యంగా మండల అధికారుల పర్యవేక్షణ లేకనే ఈ పథకాలు నీరు గారుతున్నాయని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. కొన్ని గ్రామాలల్లో కనీసం చెత్త కూడ కనబడటం లేదు. మండల అధికారులు కనీసం నెలకు ఓ సారి గ్రామాలకు సందర్శించిన దాఖాళాలు లేవన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్న సమయంలో తప్ప మిగిత సమయంలో కన్నెత్తి చూడటం లేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.



**పేరుకే తడి పొడి చెత్త .....**
గ్రామ పంచాయతీలల్లో తడి పొడి చెత్త ఎక్కడ కనబడటం లేదు. ప్రభుత్వం లక్షల రుపాయలు మంజూరు చేసి జీపీలకు ట్రాక్టర్లను అందచేసింది. సేంద్రియ ఎరువులు తయారు చేసేందుకు కంపోస్టు షెడ్లను నియమించింది. కాని ప్రస్తుతం తడి-పొడి చెత్త లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్ని గ్రామాలల్లో కంపోస్టు షెడ్లు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా మేజర్ గ్రామ పంచాయతిలల్లో అమలు అవుతే చిన్న గ్రామ పంచాయతీలల్లో తప్పకుండా అమలవుతుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. దానికి తోడు మండల అధికారుల పర్యవేక్షణ కూడ సక్రమంగా ఉండాలి. గ్రామ పంచాయతి అధికారులు ప్రతి నిత్యం గ్రామాలకు వెళుతున్నారా? తడి - పొడి చెత్త ను సేకరిస్తున్నా ? ఎందుకు సేంద్రీయ ఎరువులు తయారు కావడం లేదని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ధనం వృధా కావడంతో పాటు లక్ష్యం నీరుగారుతుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.

***వాన పాములు ఎక్కడ ?***
గత రెండేళ్ల క్రితం సేంద్రి ఎరువులు తయారు చేసేందుకు ప్రతి గ్రామ పంచాయతికి వాన పాములను సరఫరా చేసింది. ఓ గ్రామ పంచాయతికి సుమారు రూ.3వేల నుండి రూ. 5వేలు ఖర్చు పెట్టి వాన పాములను అంద చేశారు. వాటితో సేంద్రియ ఎరువులు తయారు చేయవలసి ఉంటుంది. కాని అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడ సేంద్రియ ఎరువులు తయారు కావడం లేదు. కాని కొన్ని గ్రామాలల్లో గ్రామాలల్లో సేకరించిన చెత్తకు ఎక్కడ వేస్తున్నరో తెలియడం లేదని, కనీసం పంచాయతి కార్యదర్శులు కూడ పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ముఖ్యంగా అధికారుల క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ సక్రమంగా లేకనే ప్రభుత్వ పథకాలు నీరుగారుతున్నాయని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.

### పోస్టు షెడ్లు వినియోగంలోకి తీసుకరావాలి....

**ధన్ సింగ్ - మాజీ ఎంపిటీసీ సభ్యుడు అడ్కిచెర్ల**



గ్రామ పంచాయతీల్లో లక్షల రుపాయల నిధులతో నిర్మించిన తడి పొడి చెత్త కంపోస్టు షెడ్లు వినియోగంలోకి తీసుకరావాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యం విజయవంతం అవుతుంది. ప్రస్తుతం తడి-పొడి చెత్త లేక పోవడంతో పలు గ్రామాలల్లో కంపోస్టు షెడ్లు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయి. ఈ విషయాన్ని మండల అధికారులకు పలు మార్లు పిర్యాదులు చేసిన ఏలాంటి లాభం లేదు. ఉన్నతాధికారుల అకస్మిక తనికీలు ఉంటేనే మండల అధికారులు గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తారు. లేకుండా ప్రభుత్వ పాతకాలు ఇలాగే మారుతాయి.

### ఉన్నతాధికారులు పట్టించుకోవాలి...

**ఏనప్ప - రైతు తట్టేపల్లి**



ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు విజయవంతం అవుతాయి. అబు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక, ఇటు మండల అధికారుల క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లేక ప్రభుత్వ పథకాలు వీరు గారి పోతున్నాయి. గతంలో ప్రభుత్వ పథకాలు అక్రమంగా అమలు జరిగేది. ఉన్నతాధికారులు కూడ అకస్మిక తనికీలు చేసేది. ప్రస్తుతం గ్రామాలల్లో తాగునీరు లేదని, పరిసరాలు పరిశుభ్రంగా లేవని, మురుగు నీరు రోడ్ల పై ప్రవహించి ప్రజలు రోగాల భారిన పడుతున్నా అధికారులు పట్టించుకరోని పరిస్థితి ఉంది.

### ప్రతి జీపీల్లో కంపోస్టు షెడ్లు వినియోగంలో తెస్తాం...

**రతన్ సింగ్ . ఇంచార్జ్ ఎంపిడిఓ పెద్దేముల్ మండల్**



గ్రామ పంచాయతీలల్లో కంపోస్టు షెడ్ల ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నాం. కొన్ని గ్రామాలల్లో తడి- పొడి చెత్త వేర్వేరుగా రాక సేంద్రియ ఎరువులు తయారు చేయడం జరుగడం లేదు. గ్రామ ప్రజలు కూడ తడి- పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలి. ఇందుకు గ్రామ ప్రజల సహకారం ముఖ్యం. మళ్లీ వాటి పై ప్రజలకు అవ గాహణ కార్యక్రమాలు కూడ ఏర్పాటు చేస్తాం.ఎవరైనా గ్రామ పంచాయత్ కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తే తప్పకుండ వారిపై చెర్యలు తీసుకుంటాము.

# ధాన్యం నాణ్యతపై అధికారులు సూచనలు

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**కీసర, మే 13:**
కీసర మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మేడ్చల్ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు వి. వెంకటరాం రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వి. మాధవీలత పరిశీలించారు. వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా ఆరబెట్టి మాత్రమే తీసుకురావాలని సూచించారు. వరికోత సమయంలో వరినూర్పిడి మంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు.వడ్లలో తేమ 17% మించకూడదు. చెత్త, తాలు 1%, మట్టి%-%కంకరాలు 1%, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన పిండి ధాన్యం 5% లోపే ఉండాలి. ఇతర రకాల మిశ్రమం 6% మించరాదు. ఈ ప్రమాణాలు పాటించిన రైతుల ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలు స్వీకరిస్తాయని తెలిపారు.




గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసమే

# పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాలు



**మొదటిపేజీ తరువాయి...** 15 లక్షల వ్యయంతో, లచ్చ నాయక్ తాండా లో 20 లక్షల సీసీ రోడ్డు, మోమిన్ పేట్ లో 1.05 కోట్లతో సీసీ రోడ్డులను స్పీకర్ ప్రారంభించారు. అదేవిధంగా మోమిన్ పేట్ లో ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణానికి భూమి పూజ, బిక్కరెడ్డి గూడెంకు 3 కోట్ల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు, మల్లారెడ్డి గూడెం మొండి కట్ట వాడుక చెరువుకు 16.85 లక్షల వ్యయంతో చేపట్టే మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు.వేల్చాల్ లో 55 లక్షలు, దుర్గం చెరువులో 50 లక్షలు, మొరంగపల్లి లో 45 లక్షలు
ఇజ్రా చిట్టెంపల్లి లో 30 లక్షలు,
కేసారం లో 30 లక్షలు, ఎన్కేపల్లి లో 45 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లకు స్పీకర్ ప్రారంభోత్సవాలు గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ నమూనా భవనాన్ని అతి తొందరలో పూర్తి చేయాలని సంబంధిత డీఈని స్పీకర్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. వెల్చాల్ గ్రామంలో రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా పై మహిళలతో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, దీని ద్వారా యువత ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని స్పీకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ విజయ లక్ష్మి, హౌసింగ్ డీఈ,ఇఇ సయ్యద్ సాజిద్, శిరాజుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎల్ఐసి బ్రాంచి ఏజెంట్ల సంఘం అధ్యక్షులుగా చేవెళ్ల కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేవెళ్ల కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విజయేందర్ రెడ్డి కోశాధికారిగా కేతవత్ పాండు , కన్వీనర్ గా కృష్ణకుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. తమకు ఈ అవకాశం ఇచ్చిన ఏజెంట్లకు ధ్యన్యవాదాలు తెలిపారు. ఏజంట్లకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే స్పందించి సంగ్మా ద్వారా వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా నాయకులు సింగారపు శ్రీనివాస్, పూరి వెంకటేశం బి ఎం చారి ఎమ్మెస్ మూర్తి, ఎన్. బసవలింగం పటేల్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి, సుదర్శనం, కోశాధికారి సీనయ్య , వికారాబాద్ బ్రాంచ్ పి ఎస్ టి లు బి శ్రీనివాస్, బి మాణిక్య రెడ్డి, జె. శేఖర్, స్వామి, బి. మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు సీ బాలకృష్ణ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, కె. ఎస్ ఎన్ రెడ్డి బి కృష్ణారెడ్డి, శంకర్పల్లి చేవెళ్ల షాబాద్ పరిగి కుల్కచర్ల వికారాబాద్ మోమిన్పేట్ తాండూరు సీనియర్ ఏజెంట్స్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** రంగారెడ్డి జిల్లాలోనే పైలట్ ప్రాజెక్టుగా కొందుర్గ్ మండలం ను ఎంపిక చేశారు. భూ భారతి తోనే రైతుల సమస్యలు ఉంటే పరిష్కరించుకోవడానికి రైతులు,భూ యజమానులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.భూ భారతి 2025 చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,తహసీల్దార్ రమేష్ కుమార్, దామోదర్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,మల్లేష్ గౌడ్,లింగం గౌడ్, మాసయ్య, రామకృష్ణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, కృషయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న సమ్మెను జయప్రదం చేయండి : వీఎస్ బోస్

కాప్రా, మేజర్ న్యూస్:కార్మిక చట్టాల పరిరక్షణ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 20 న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయ వంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ ఎస్ బోస్ పిలుపునిచ్చారు. మంగళ వారం కాప్రాలో మున్సిపల్ కార్మికుల తో కలిసి సమ్మెకు సంబంధించిన గోడ పత్రికను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం చేసిన 4 కోడ్స్ వల్ల శ్రమ దోపిడీ పెరిగిందని గతంలో రద్దు చేసిన 44 చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. మూత పడ్డ ప్రభుత్వ రంగ సంస్థలను తెరిపించడం తో పాటు కాంట్రాక్టు.ఔట్ సౌర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయడం పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలను పెంచడం..తదితర డిమాండ్ల తో ఏఐటీయూసీతో పాటు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె లో పెద్దఎత్తున పాల్గొంటున్నారని దీనిని జయప్రదం చేయాలని బోస్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి,మహేష్,జయమ్మ,లక్ష్మి,యాదమ్మ, జనార్ధన్, హేమలత, బాలమణి, మిరియాల సాయిలు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో అమారిస్ జ్యువెల్స్ లగ్జరీ బోటిక్ ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఫైన్ జ్యువెలరీ రంగంలో ప్రముఖమైన అమారిస్ జ్యువెల్స్ సంస్థ నగరంలోని బంజారాహిల్స్‌లో తన ప్రతిష్టాత్మక ఫ్లాగ్‌షిప్ బోటిక్‌ను ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలో సంస్థ విస్తరణలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. 2,750 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ బోటిక్ ఆధునిక హస్తకళా నైపుణ్యం, డిజిటల్ సాంకేతికత, విలాసవంతమైన స్టోర్ అనుభూతిని కలిగిస్తుంది. ఈ కార్యక్రమానికి సుధా రెడ్డి, బాబీ కందరి, ఆర్చీ పరంజీ, డాక్టర్ మంజుల అనగాని, డాక్టర్ కమల అనగాని, డాక్టర్ కవిత కోవి, సుమనా పరుచూరి తదితర ప్రముఖులు హాజరై సందడి చేశారు ఈ సందర్భంగా బ్రాండ్ వ్యవస్థాపకురాలు ప్రేరణ రాజ్‌పాల్ మాట్లాడుతూ, హైదరాబాద్‌కు ప్రత్యేకమైన సాంస్కృతిక వారసత్వం, వినూత్నతను అభినందిస్తూ, ఇక్కడ బోటిక్ ప్రారంభం వ్యూహాత్మకంగా ముఖ్యమైన నిర్ణయమని తెలిపారు. క్లయింట్లకు ఆభరణాలను అలంకరణగా కాకుండా, వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే కథనాలుగా అనుభవించే అవకాశాన్ని ఈ బోటిక్ అందిస్తుందని వివరించారు.నూతనంగా ప్రారంభించిన ఈ బోటిక్ మూడు ప్రధాన విభాగాలతో రూపొందించబడింది. ‘ఆన్ ది గో’ విభాగంలో నిత్య దుస్తులకు అనుకూలంగా స్టైలిష్ ఆభరణాలు, ‘గ్లిట్టెరాటి’ విభాగంలో ప్రత్యేక సందర్భాలకు ప్రత్యేకమైన కాక్‌టెయిల్ ఆభరణాలు, ‘వారసత్వం’ విభాగంలో వివాహ సమయాల్లో ధరించే సంప్రదాయ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా, విఐపి లాంజ్, పరిమిత సేకరణల ప్రదర్శన, ఇంటరాక్టివ్ టచ్‌స్క్రీన్‌లు, జిటల్ స్క్రీన్‌లు, ప్రత్యేకమైన అమారిస్ బ్లూ వాల్‌తో ఈ బోటిక్‌లో సాంకేతికత, డిజైన్ నైపుణ్యం కలబోతగా కనిపిస్తుంది.ప్రారంభాన్ని పురస్కరించుకొని, అమారిస్ సంస్థ ‘హైఫన్’ పేరుతో ప్రత్యేక క్యాప్సూల్ కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ఇది ఉత్తర దక్షణ భారతీయ శైలుల సమ్మేళనంగా రూపొందించబడింది. జాంబియన్ పచ్చలు, కుంజైట్‌లు, టూర్‌మలైన్‌లు, వజ్రాలతో రూపొందించిన ఈ కలెక్షన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపును కలిగించింది. ఇక్కడ ప్రదర్శించిన ఇతర ప్రముఖ కలెక్షన్లలో ‘లవ్ డీకోడెడ్’, ‘ఎమరాల్డ్ వాటర్‌ఫాల్’, ‘కాలియోప్’, ‘నెఫెర్టిటి’ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఆభరణం నాణ్యత, సృజనాత్మకత, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడినదని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌కు ఈ బోటిక్ ఆభరణాలలో ఆధునికత, సంప్రదాయం మేళవింపు సృష్టించే నూతన వేదికగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం

- ఘనంగా రాక్ ఎన్ రోల్ సిల్వర్ జూబ్లి వేడుకలు
- 25వ వార్సికోత్సవం సందర్భంగా కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు
- విశిష్ట అతిథిగా హాజరై కిరణ్‌గౌడ్‌ను అభినందించిన కొలిశెట్టి సంజయ్‌కుమార్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డబుల్ రోడ్డులో ఉన్న రాక్ ఎన్ రోల్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ షో రూమ్ సిల్వర్ జూబ్లి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యాజమాన్యం తమ కస్టమర్ల కోసం వివిధ రకాల దుస్తులపై ప్రత్యేక డిస్కౌంట్లు అందిస్తుంది. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వనస్థలిపురంలో తమ వ్యాపారాన్ని నిర్వహిస్తు కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను, సరసమైన ధరలకు అందిస్తు వారి మన్ననలు పొందడం హర్షణీయమన్నారు. సిల్వర్ జూబ్లి వేడుకలను తమ కస్టమర్లందరి సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్బంగా రాక్ ఎన్ రోల్ ప్రొప్రైటర్ కొయెడ కిరణ్‌గౌడ్ సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తు వారి మన్ననలు పొందామని, కస్టమర్ల దేవుళ్ల ఆశీస్సులతోనే నేడు తమ రాక్ ఎన్ రోల్ సిల్వర్ జూబ్లి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ వేడుకల కార్యక్రమంలో సంజయ్‌కుమర్‌తో పాటు గోల్డెన్ ఫీట్ డెవపలర్స్ సిఎండి లగ్గోని శ్రీధర్‌గౌడ్, వరుణ్ డెవలపర్స్ ఎం.డి రమేష్ నాయుడు, వేములయ్యగౌడ్, సంతోష్‌కురుమ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై కీసర మండలంలో

# 1,054 దరఖాస్తులు స్వీకరణ

◆ 15 రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు విజయవంతంగా నిర్వహణ ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి



విజయ వంతంగా మంగళవారం చివరి రోజున ధరకాస్తులు స్వీకరించిన అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,13):** భూభారతి చట్టం%-%2025 అమలులో భాగంగా మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో రెవెన్యూ సదస్సులు సజావుగా పూర్తయ్యాయి. ఈ చట్టం పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలో ఎంపికైన కీసర మండలంలో మే 5 నుండి 13వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించగా, మొత్తం 1,054 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ గౌతం సూచనలతో ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, తహశీల్దార్ అశోక్ కుమార్ ల నేతృత్వంలో రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులతో ప్రత్యక్షంగా భూ సమస్యలపై చర్చించి, భూభారతి చట్ట లక్ష్యాలను వివరించారు. రైతుల సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. దరఖాస్తుల పరంగా కీసర గ్రామం నుండి అత్యధికంగా 243 దరఖాస్తులు వచ్చాయి. చీర్యాల్ నుండి 107, కీసర దాయర నుండి 97, యాద్గార్పల్లి ఈస్ట్ నుండి 96, యాద్గార్పల్లి వెస్ట్ నుండి 85, బోగారం నుండి 87, రాంపల్లి నుండి 89, కుందన్‌పల్లి నుండి 40, నాగారం నుండి 37, తిమ్మాయిపల్లి నుండి 34, గోదుమకుంట నుండి 35, ధర్మారం నుండి 47, నర్సంపల్లి నుండి 33, హరిదాస్పల్లి నుండి 19, అహ్మద్‌గూడ నుండి 5 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రతి దరఖాస్తును భూభారతి పోర్టల్‌లో నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, నోటీసులు జారీ చేసిన అనంతరం వారం రోజుల్లో చర్యలు చేపడతాం. ఈ నెలాఖరులోపు దరఖాస్తుల పరిష్కారానికి ఆమోదం లభించేలా చర్యలు తీసుకుంటాం” అని వెల్లడించారు.

అలాగే ఇంకా వివిధ కారణాల వల్ల ఏదేని రెవెన్యూ సమస్యల పై దరఖాస్తు చేయని రైతులు మీసేవ కేంద్రాల ద్వారా ఎటువంటి ఆందోళన లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చునని మండల తహశీల్దార్ అశోక్ కుమార్ తెలిపారు. భూభారతి చట్టం రైతులకు పారదర్శకంగా సేవలందించేందుకు రూపొందించబడిందని, ప్రతి రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు.

## కాలి పోయిన చెరుకు పంటను - పరిశీలించిన వ్యవ సాయ అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 13):**



కాలిపోయిన చెరుకు పంటను తొలగిస్తున్న దృశ్యం

పెద్దేముల్ మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యుట్తో కాలిపోయిన చెరుకు పంటను మంగళవారం మండల వ్యవసాయ ఏఈఓ పరిశీలించారు. పంట ఏలా కాలిపోయిందని రైతు జితేందర్ రెడ్డిని అడిగి తెలసుకున్నారు. మొత్తం ఎన్ని ఎరకాల్లో చెరుకు పంట కాలిపోయిందని మండల ఏఈఓ విజయ్ రైతు జితేందర్రెడ్డిని అడుగగా మొత్తం సుమారు మూడున్నర ఎకరాలల్లో చెరుకు పంట పూర్తి గ కలిపోయిందని, సుమారు రూ. 2లక్షలకు పైగా నష్టం జరిగిందన్నారు. చెరుకు పంటతో పాటు బోరు మోటార్, కేబుల్ ఫైరు, సర్వీస్ వైరు కూడ పూర్తిగ కాలిపోయిందని రైతు తెలియచేశారు. ప్రస్తుతం పంట దేనికి పనికి రాదని దానిని తీసివేయవలసి ఉందన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యుట్లో కాలి పోయిన చెరుకు పంట విషయాన్ని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్రెడ్డికి, స్థానికి ఎమ్మెల్యే మనోహర్రెడ్డి దృష్టికి కూడ తీసుకెళ్లడం జరిగిందన్నారు. పట్నం మహేందర్ రెడ్డి వచ్చి కాలి పోయిన పంటను పరిశీలించారని రైతు తెలియచేశారు. చెరుకు పంట కాలిపోయిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతామని ఏఈఓ విజయ్ తెలియచేశారు.



కాలిపోయిన చెరుకు పంటను పరిశీలిస్తున్న ఏఈవో విజయ్

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ సీజ్

**యాలాల మేజర్ న్యూస్:(మే13)**



లఅక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను సీజ్‌చేసి స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ గిరి తెలిపారు. బాగాయిపల్లి చివరలో కోళ్ల ఫారం నుంచి తుంకిమెట్ల గ్రామం బొంరాస్‌పేట్ మండలానికి చెందిన మద్దురు రాజు తండ్రి రాములు,తన టిప్పర్ టీఎస్31టీ 2553 గల టిప్పర్ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండుగా స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక,మట్టి తవ్వకాలు చేస్తే సీజ్ చెయ్యడంతో పాటుగా సంబందిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గిరి హెచ్చరించారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

◆ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
◆కుల్కచర్ల మండలంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 13 )**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్, రాంరెడ్డి పల్లి, ముజాహిద్ పూర్, దాస్య నాయక్ తండా, పటేల్ చెరువు తండా, పిరంపల్లి, కామునిపల్లి, కుల్కచర్ల గ్రామాలలో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఆయన అన్నారు. పరిగి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భరత్ కుమార్ రెడ్డి, రాంచందర్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, విఠల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ పై జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదు

◆బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు
◆టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 13 )**

బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ పై కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు సరైంది కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...జగ్గారెడ్డి ఎమ్మెల్యే గా ఓడిపోయి ఎలాంటి పదివి లేక రేవంత్ రెడ్డి మెప్పు కోసం మతి స్థిమితం తప్పి మాట్లాడుతున్నావ్ అని అన్నారు.

## నకిలీ ఐస్ క్రీమ్ లు తయారు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

### ఎస్ఐ అన్వేష్ రెడ్డి



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 13 )**

నకిలీ ఐస్ క్రీమ్ లు తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం పక్కన ఓ అద్దె ఇంట్లో కొందుర్గు మండలానికి చెందిన అజీమ్ అనే వ్యక్తి బీహార్ కు చెందిన అనిల్, రాంపాల్ తో కలిసి కాలం చెల్లిన రసాయనాలతో ఐస్ క్రీమ్ లు తయారుచేసి ఊరు రా తిరుగుతూ అమ్ముతున్నారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని వారిని పోలీసులకు అప్పగించారు. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల ప్రాణాలకు ముఖ్యంగా చిన్న పిల్లల ప్రాణాలకు హాని కలిగించే హానికర రసాయనాలు, కలర్స్ తో ఐస్ క్రీమ్ తయారీ చేస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సకల వసతులతో ప్రభుత్వ పాఠశాలలుండగా... ప్రైవేటు ఎందుకు దండగా....

# సరియైన ప్రోత్సాహంతో విధ్యార్ధులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు

## ◆ శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్



**శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 13) :** గత కొన్ని సంవత్సరాలుగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దషాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ దిగ్విజయంగా ముందుకు సాగుతూ... 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 400 పైన మార్కులు సాధించిన విద్యార్థులను పెద్దషాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెక్కుల చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ సమక్షంలో, పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మండల స్థాయిలో 1వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించిన విధ్యార్ధిని కె. పూజను ఇతర విద్యార్థులను అభినందిస్తు ఘనంగా సన్మానించి విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ... నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ గొప్ప గొప్ప విద్యా సంస్థల్లో అవకాశాలు అధికంగా అందిపుచ్చుకుని గట్టి పోటీ ఇస్తున్నారన్నారు. తెలుగు ఇంగ్లీషు మాధ్యమాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారు అందుకు ప్రభుత్వం పాఠశాలలో అధ్యాపక బృందం సమిష్టి కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు డాంబికాలకు పోకుండా ప్రైవేటు సంస్థలకు మాయలో పడకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా వుండాలని సూచించారు. నేటి సమాజంలో మేధావులు అందరూ ప్రభుత్వం బడుల్లో చదివిన వారేనని గుర్తుచేశారు. విద్యార్థులకు సరియ్కెన ప్రోత్సాహం ఉంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరుసగా వస్తున్న ఫలితాలు అందుకు నిదర్శనం అన్నారు. ఈ పాఠశాలలో ఎలాంటి అవసరమన్నా నేను ముందుండి పరిష్కారిస్తామని ఈసందర్భంగా ఆయన అన్నారు. సకల వసతులతో ప్రభుత్వ పాఠశాలలు మనకుండగా ప్రైవేటు ఎందుకు దండగ అందకనీ విధ్యార్థులు ఉపాధ్యాయుల సూచన మేరకు మీ తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు మెరుగైన విద్యను అభ్యసించి మీ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ కుటుంబానికి, మీ పాఠశాలకు, మీ ఊరికి, దేశానికి మంచి పేరు తెచ్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు, ఉన్నత ప్రమాణాలకు, ఉత్తమ ఫలితాలకు పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ సార్, బాలరాజ్ సార్, ఎస్సై నర్సింహా, మాజీ ఎంపీటీసీ టి. గణేష్, మాజీ ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ నారాయణ యాదవ్, వినాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

## ◆భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**దోమ, మేజర్ న్యూస్ (మే 13):** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వికలాంగులందరికీ అంత్యోదయ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. దోమ మండల మండల అధ్యక్షులు చుక్కయ్య అధ్యక్షతన తాహాశీల్దార్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాహాశీల్దార్ నరసింహులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సమాజం అనేక సమస్యలతో అల్లాడిపోతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సమస్యల పరిష్కరించకుండా వికలాంగుల ఉద్యమాలను అణచివేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాజంలో అట్టడుగున ఉండి దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇచ్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో వికలాంగుల సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చెప్పిన హామీ మేరకు వెంటనే వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడంతోపాటు ఆర్టీసీలో 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్,లక్ష్మయ్య,చంద్రయ్య, మహేష్ పాల్గొన్నారు.



# తాండూరు లో త్వరలో ఆటో నగర్ ఏర్పాటు చేస్తాం

## ◆ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



ఆటో నగర్ ఏర్పాటు కోసం విన్నవిస్తున్న దృశ్యం

**తాండూరు మేజర్ న్యూస్ :(మే 13)** తాండూరు పట్టణ సమీపంలో ని హైదరాబాద్ రోడ్ మార్గంలో త్వరలో ఆటో నగర్ ఏర్పాటు చేస్తాం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు కు చెందిన పలువురు మెకానికల్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు నేతలతో కలిసి మంగళవారం నాడు హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి ఆటో నగర్ కోసం విన్నవించారు. వారి విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే స్పందించారు. హైదరాబాద్ రోడ్ మార్గంలో ఆటో నగర్ ఏర్పాటు చేస్తాం అని, అందుకు సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలి అని అధికారులకు ఆదేశాలు ఇస్తా అని అన్నారు, ఆటో నగర్ ఏర్పాటు చేసి అన్నీ సౌకర్యాలు కల్పిస్తాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆటో నగర్ ఏర్పాటు ఐతే సౌభాగ్యంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో నేతలు అబ్దుల్ రాహుఫ్, నర్సిములు, మసూద్, తదితరులు ఉన్నారు

# ప్రతీ మత్స్య సోసైటికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి....



**శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 13) :** మహిళా మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్ధరించాలని, వారికి 10 లక్షల రూపాయల ఋణం ఇవ్వాలని మే 15న మత్స్యకారుల మహా ధర్నా నిర్వహిస్తున్నారు. తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీఎంకెఎంకెఎస్) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్, మత్స్యకార మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కో కన్వీనర్ నీరటి అనురాధ, శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో మత్స్య మహిళల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎంకెఎంకెఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్ హాజరై ఆయన మాట్లాడుతూ... ముందుగా మే 15న జరిగే మత్స్యకారుల మహా ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మత్స్య మిత్ర మహిళా గ్రూపులను పునరుద్ధరించాలని, ప్రతీ మత్స్య మహిళా సోసైటికి 10 లక్షల రూ,, ఆర్థిక సహాయం చేయాలని, మత్స్యకారులకు 50 ఎండ్లు నిండిన మత్స్యకారులకు పించన్లు ఇవ్వాలని, ఎన్సీడీసీ, ఎన్ ఎఫ్ డీబీ స్కీమ్ కొనసాగించి 90శాతం సబ్సిడితో రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీరటి అనురాధ జ్యోతి మాధవి సవిత స్వప్న లతిక రజిత లత సుష్మ సరస్వతి లక్ష్మి నాగమణి ఈశ్వరమ్మ విజయలక్ష్మి మమత తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (మే 13):** అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ తెలిపారు.మంగళవారం దోమ మండల పరిధిలో ని శివారెడ్డి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సుజాత,లావణ్య, ఎండి షరీఫ ఇళ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతుకుమార్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్,రాములు గౌడ్, రామ్ గోవర్ధన్ రెడ్డి, మొగులయ్య గౌడ్,వివిధ గ్రామాలకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట శాస్త్రవేత్తలు

## ◆ కీసరలో శాస్త్రీయ అవగాహన సదస్సు

## ◆ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి పలువురు శాస్త్రవేత్తల సందేశం



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్ర వేత్తలు

**కీసర,మేజర్ న్యూస్ మే 13:** రైతులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం కీసర మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించబడింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ నుండి వచ్చిన ప్రొఫెసర్లు, పరిశోధకులు పలు అంశాలపై విలువైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడ్ రీసెర్చ్ డైరెక్టర్ డా. మాధవి లత మాట్లాడుతూ, "రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చ జరుపుకోగల ఈ వేదిక, పంటల నిర్వహణ, విత్తనాల ఎంపిక, నూతన సాంకేతికతలపై అవగాహన కల్పించేందుకు చక్కని అవకాశం. ఈ తరహా కార్యక్రమాలు రైతు అభివృద్ధికి బాటలు వేస్తాయి. ప్రతి ఒక్కరిని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని" ఆమె పేర్కొన్నారు.

### విత్తనాలపై విశేష సమాచారం

డా. మాధవి లత మాట్లాడుతూ, ఏపోసా 8049 రకం ఎర్రటి సొరా విత్తనాలు మధుమేహం నివారణలో ఉపయుక్తమని వివరించారు. అలాగే మినుములు, పెసరపప్పు, మిలెట్స్ వంటి పంటల ఔషధ గుణాలు, ఇంటి మోటల్లో చిన్న స్థాయిలో సాగు చేసే మొక్కలు %-% ఇన్సులిన్ ప్లాంట్, అలోవెరా వంటివి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వివరించారు.

### యూరియా స్ప్రే వల్ల దిగుబడి పెరుగుదల

పీహెచ్‌డీ విద్యార్థి ఎన్. విక్రం మాట్లాడుతూ, యూరియా ద్రావణాన్ని పైర్లపై స్ప్రే చేయడం వల్ల 3%-%4 శాతం వరకు దిగుబడి పెరుగుతుందన్నారు. ఇది తక్కువ ఖర్చుతో అధిక లాభాలు ఇచ్చే సాంకేతికతగా నిలుస్తుందని పేర్కొన్నారు.

సేంద్రియ సాగుపై దృష్టి

డా. సందీప్ కుమార్ మాట్లాడుతూ, సేంద్రియ సాగు ద్వారా మట్టిలో జీవక్రియలు మెరుగవుతాయని, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయుక్తమవుతాయని వివరించారు.

తెగుళ్ల నివారణపై శాస్త్రీయ దృక్పథం

ఎంటమాలజీ ప్రొఫెసర్ డా. జి. శ్రీదేవి మాట్లాడుతూ, శనగ పంటపై ప్రధానంగా ప్రభావం చూపే తెగుళ్ల నియంత్రణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగనిరోధకత గల విత్తనాల వాడకంతో 98% వరకు సమస్యలను నివారించవచ్చని తెలిపారు. పిండిన పప్పుల వాడకంతో ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందని, ముఖ్యంగా కేన్సర్, కిడ్నీఫెయిల్యూర్ వంటి వ్యాధుల నివారణలో ఉపయుక్తమని తెలిపారు.

### రైతు శ్రేయస్సే లక్ష్యం

మేడ్చల్ ఏఎంసీ డైరెక్టర్ శ్వేత మాట్లాడుతూ, ఈ తరహా కార్యక్రమాలు రైతులలో శాస్త్రీయ దృష్టికోణాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్‌లో మరిన్ని శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

### రైతులకు వినూత్న అవగాహన

ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా కీసర మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత మాట్లాడుతూ, "ఇలాంటి సమావేశాలు రైతులకు అద్భుతమైన అవగాహన కల్పిస్తున్నాయి. శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడే ఈ వేదికను ప్రతి రైతు వినియోగించుకోవాలి" అని సూచించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ◆ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ



**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 13 ) :** ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పేర్కొన్నారు. మంగళవారం డెమో శ్రీనివాస్ తో కలిసి హృదయ , శ్రీ సాయి కంటి ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఆసుపత్రులకు వచ్చే రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అస్యావసర పరిస్థితులలో ఉపయోగించే అన్ని రకాలైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.